# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 04 ఆగస్టు, 2026 | పేజీలు : 08


## నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి



వివరాలు మెయిన్‌లో...

## నాణ్యమైన విద్య అందేలా ఎంఇఓల కృషి



కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లాలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా మండల స్థాయిలో పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎంఈఓలు,కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ పనితీరుపై మండల విద్యాధికారులు కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు,సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేసినా అనంతరంమాట్లాడుతూ ప్రతి చిన్నారికి మెరుగైన విద్య అందించేందుకు విద్యాశాఖలో అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. మండల స్థాయిలో విద్యా నాణ్యత పెంపునకు ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు సమన్వయంతో పనిచేస్తూ సమర్థవంతమైన నాయకత్వం వహించాలని సూచించారు. ముఖ్యంగా వెనుకబడిన పాఠశాలలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), ఎఫ్ఆర్ఎస్‌కు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని,ప్రతి తనిఖీ వివరాలను నిర్దేశిత ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. తనిఖీల సందర్భంగా తప్పనిసరిగా చెక్‌లిస్ట్‌ను అనుసరించాలని,ఎంఈఓలు కనీసం 45 నిమిషాల పాటు తరగతి గదిలో ఉండి బోధన విధానాన్ని పరిశీలించాలని, తమ పరిశీలన,సూచనలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు.పాఠశాలల పరిశుభ్రత, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్ బుక్స్ అందుబాటులో ఉన్నాయా లేదా, వాటి వినియోగం సక్రమంగా జరుగుతోందా అనే అంశాలను పరిశీలించాలని సూచించారు.ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాలను స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా పరీక్షించి అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.ప్రాథమిక తరగతుల విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి విద్యార్థి ప్రాథమిక అభ్యాస సామర్థ్యాలను నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు పిఎం షేక్,మండల విద్యాధికారులు (ఎంఈఓలు), కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారం

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**ప్రజాపక్షం/జగిత్యాల:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 60 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బ్రహ్మ కుమారీస్ వారి ఆధ్వర్యంలో నాషా విముక్తి భారత్ కార్యక్రమం లో భాగంగా 10 కోట్ల మంది వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు.జిల్లా సంక్షేమ శాఖ వారి తల్లి పాల వారోత్సవాల పోస్టర్,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వారి తెలంగాణ జలసిరి పోస్టర్ లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లత, బల్ రాజ గౌడ్,జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ ఉన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**ప్రజాపక్షం/కరీంనగర్:** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ అన్నారు. ఈనెల 7 వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామస్థాయిలో గర్భిణీలు బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, ముర్రుపాలలోని రోగనిరోధక శక్తి వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి అక్కడి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యంపై కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. పుట్టినప్పటి నుండి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలనే విషయాన్ని తెలియజేయాలన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో అవగాహన సమావేశ ఏర్పాటు చేసి తల్లిపాల ప్రాముఖ్యం వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఐసిడిఎస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి విధానాలు ఎండుగట్టేందుకే ప్రచార యాత్ర



# ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

## బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ఖండించిన జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** బిఆర్ఎస్ నాయకులు ఎల్లంపల్లి ప్రాజెక్టుపై ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి హెచ్చరించారు.సోమవారం ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ధర్మారం మండలం నంది మేడారం పంప్ హౌస్ దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం నాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రులు లక్ష్మణ్ కుమార్,శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ను కాంగ్రెస్ పార్టీ నిర్మించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ రోజున ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి గడిచిన 10 సంవత్సరాల్లో అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బి ఆర్ఎస్ పార్టీదని, లక్షల కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడం జరిగిందని అన్నారు. ఏదైతే నేమి కాంగ్రెస్ ప్రభుత్వము నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారానే ఇప్పుడు మీరు చెప్పున్న పంప్ హౌస్ కి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచే నీళ్లు రావడం జరుగుతుంది.మొన్నటి కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన కొంతమంది నాయకులు తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు అనేది కేసీఆర్ కి ఏటీఎం లాంటిది అని ఎద్దేవా చేసి మాట్లాడిన వారు ఇప్పుడు వారిని సమర్థించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించడం జరిగింది.ఇప్పుడు అదే ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలంటిదని అన్నారు. నాడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లంపల్లి ప్రాజెక్టు,నాగార్జునసాగర్ ప్రాజెక్టు,శ్రీశైలం ప్రాజెక్టు,జూరాల ప్రాజెక్టు లను కాంగ్రెస్ పార్టీనే నిర్మించిందని ఇప్పటికీ ఏ ఒక్క ప్రాజెక్టు చెక్కుచెదరకుండా ఉందని అన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం నాయకుల కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనకు ఇదే నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.ముఖ్యమంత్రిపై, మంత్రులపైన అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకునేదే లేదని బి ఆర్ ఎస్ నాయకుల వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.పదేళ్లుగా అధికారాల్లో ఉన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఇతర నియోజకవర్ ఇతర నియోజకవర్గ నాయకులను అరువు తెచ్చుకుని రైతులపై ముసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఉద్యోగం చేశారు. లక్షల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోయిందన్నారు .బి ఆర్ ఎస్ నాయకులు దానిపై మాట్లాడాలని సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.నియోజకవర్గకాంగ్రెస్‌పార్టీనాయకులుకార్యకర్తలుపాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై తక్షణ పరిష్కారం

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** ప్రజల సమస్యలకు సత్వర,పారదర్శక మరియు నిష్పక్షపాత పరిష్కారం అందించడమే పోలీసు శాఖ లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి పారదర్శకంగా నిష్పక్షపాతంగా విచారించి చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బాధితులకు న్యాయం చేయడం పోలీసు శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు ఎలాంటి సమస్యలు,ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని,ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు రామగుండం పోలీసు శాఖ కట్టుబడి ఉందని కమిషనర్ తెలిపారు.

# కోతుల బెడదను నివారించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో కోతుల బెడద రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతోంది. కోతుల గుంపుల సంచారంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులు,వృద్ధులు ఇళ్ల నుండి బయటకు రావడానికి భయపడే పరిస్థితి నెలకొంది. చివరకు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైతం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.కోతులు గుంపులు గుంపులుగా ఇళ్లలోకి చొరబడి నిత్యావసర వస్తువులను,వండుకున్న ఆహారాన్ని ఎత్తుకెళ్తుండటంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూరగాయల తోటలను సైతం నాశనం చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక గ్రామ సర్పంచ్ తో పాటు ఉన్నతాధికారులు స్పందించి, గ్రామంలో కోతులను పట్టుకోవడానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఓడేడు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పరామర్శ

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ సర్పంచ్ తండ్రి రేండ్ల ముత్తయ్య రెండు రోజుల క్రితం మరణించడంతో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సోమవారం మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి సర్పంచ్ రేండ్ల శ్రీనివాస్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండ ల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, మాజీ సర్పంచులు వేముల దామోదర్, జోగు ల క్ష్మీ రాజం, శ్రీమల్ల మేఘరాజ్, ఎం.డి.నజీరొద్దీన్ వద్మూరి ఆదిమల్లు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకునే వ్యక్తిని కాపాడిన కానిస్టేబుల్

## అభినందించిన జిల్లా ఎస్పి



**ప్రజాపక్షం /రాయికల్ :** రాయికల్ మండలానికి చెందిన బోడి నాగరాజు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేశాడు.దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే డయల్100కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అప్రమత్తమై నాగరాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మూటపల్లి ప్రాంతంలో ఆయనను గుర్తించిన పోలీసులు,అప్పటికే పురుగుల మందు సేవించిన నాగరాజును గుర్తించి ఆలస్యం చేయకుండా వెంటనే కుటుంబ సభ్యులకు సబ్బులకు సమాచారం అందించి సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్100 కు సమాచారం అందించాలని సూచించారు.విధి నిర్వహణలో అప్రమత్త త, సమయస్ఫూర్తి,మానవత్వంతో స్పందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని అన్నారు.బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ సుమన్ వేగంగా స్పందించి గాలింపు చేపట్టి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడడం అభినందనీయమని కొనియాడా రు.అలాగే, ఆత్మహత్య ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని, జీవితంలో ఎలాంటి కష్టాలు,కుటుంబ సమస్యలు,ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిడులు ఎదురైనా ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.

# నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సోమవారం రోజున గోదావరిఖనికి చెందిన పద్మ పెద్దపల్లి కంచి షాపింగ్ మాల్ లో షాపింగ్ చేసి సాయంత్రం రన్నింగ్ ఆటోలో ఎక్కి వారి సామాను వున్న బ్యాగ్ ను ఆటోలో మరిచి బస్ స్టాండ్ వద్ద దిగి వెళ్ళిపోగా, కొద్దిసేపటికి ఆటో డ్రైవర్ సత్యం బ్యాగ్ను గుర్తించి పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ కి వచ్చి సమాచారం ఇవ్వగా ప్రయాణికులను గుర్తించి వారి బ్యాగ్ వారికి పెద్దపల్లి ఎస్సైనరేష్ అందజేశారు. సుమారు 20,000/ రూపాయల విలువగల వస్తువులు గల బ్యాగ్ ను ప్రయాణికులకు చేరేలా చేసి నిజాయితీని చాటుకున్న తుర్కల మద్దికుంట కు చెందిన ఆటో డ్రైవర్ సత్యంను ఎస్ఐ నరేష్ అభినందించారు.

# అక్రమంగా ఎంపికైన సిబ్బందిని విధుల నుండి తొలగించాలి

## ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజ్జ వేణు, కడారి రాములు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో అక్రమంగా ఎంపికైన సిబ్బందికి సేవలను రెన్యువల్ చేయకుండా విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజ్జ వేణు కడారి రాములు మాట్లాడారు. కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, ఆఫీసర్లు విధులు నిర్వర్తిస్తున్న వారిని కాదని, 2025 నోటిఫికేషన్ ద్వారా నిబంధనలకు విరుద్ధంగా ఇతర జిల్లాల వారిని, అనుభవం లేని వారిని నియమించడం జరిగిందని స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బాలల పరిరక్షణ విభాగంలో పోస్టుల భర్తీ ప్రక్రియలు తీవ్రమైన అక్రమాలకు పాల్పడుతూ నిబంధన ఉల్లంఘించి అర్హులైన స్థానిక నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వ నియామక వ్యవస్థ పై ప్రజలు విశ్వాసం దెబ్బతినే పరిస్థితి నెలకొందన్నారు. జిల్లాలో బాలల పరిరక్షణ విభాగం ఏర్పాటు జరిగినప్పటి నుండి నిరంతరంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ విధుల్లో కొనసాగుతుండగానే వారిని ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా టర్మినేషన్ ఉత్తర్వులు జారీ చేయకుండా వారి స్థానాలలో కొత్త నియామకాల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని మండిపడ్డారు. అర్హులైన స్థానికులకే అవకాశం కల్పించాలని కోరారు. బొల్లె బాబన్న, పందుగ చంద్రయ్య, తైదల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌ను నిర్లక్ష్యం చేయొద్దు

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** ఎస్ ఐ ఆర్ ను నిర్లక్ష్యం చేయవద్దని డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య సూచించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గుడేటికాపు సంఘ భవనంలో సోమవారం నిర్వహించిన ఎస్ఐఆర్ పునఃశ్చరణ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని,100% ఫలితాలు సాధించిన కాంగ్రెస్ బీఎల్ఏలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా బిఎల్ లు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు,వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి,సర్పంచులు, వార్డు సభ్యులు,మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్‌పర్మిట్‌లో దొంగతనం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేటలో ఉన్న పివిఎన్ వైన్‌షాపు వద్ద ఉన్న పర్మిట్ రూం నడిపించే వ్యక్తి ఎప్పటిలాగే ఆదివారం రోజున తాళం వేసి ఇంటికి వెళ్ళి మరుసటి రోజు అందులో పని చేసే జువ్వాజి యాదగిరి దుకాణానికి వచ్చి చూసేసరికి తాళాలు పగులగొట్టి ఉన్నయని,అందులో వేయి రూపాయల నగదు,30 సిగరెట్టు ప్యాకెట్లు ఎత్తుకెళ్ళారని ముస్తాబాద్ మండలం కొండాపురంకు చెందిన ఐనేని బాలకిషన్ స్థానిక పోలీసుస్టేషన్‌లో పిర్యాదు అయ్యాడు.స్టేషన్ హౌస్ అధికారి చంద్రశేఖర్ విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించారు.

# డ్రైనేజీ పూడికతీత, పిచ్చి మొక్కల తొలగింపు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో సర్పంచ్ ఊట్ల చరణ్ పర్యవేక్షణలో సోమవారం విస్తృతంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను సిబ్బందితో కలిసి తొలగించారు.అదేవిధంగా రహదారికి ఇరువైపులా దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను, కంపచెట్లను పూర్తిగా నరికివేయించారు. గ్రామ సర్పంచ్ ఊట్ల చరణ్ స్వయంగా ఈ పనులను పర్యవేక్షించారు.వర్షాకాలం దృష్ట్యా దోమలు వ్యాపించకుండా, మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేందుకే ఈ పారిశుద్ధ్యచర్యలుచేపట్టినట్లుఆయనతెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్‌తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.

# వరిలో మొగి పురుగు, ఉల్లికోడు నివారణకు గుళికలు



**ప్రజాపక్షం/ముత్తారం :** వరి నాట్లు వేసిన 20 రోజుల నుండి 30 రోజుల వ్యవధిలో పంటను ఆశించే తెగుళ్లు,పురుగుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఈఓ.శశిధర్ సూచించారు.సోమవారం మండల వ్యవసాయ అధికారి అనూష ఆదేశాల మేరకు మైదంబండ క్లస్టర్ పరిధిలోని రైతుల వరి పంట పొలాలను ఏఈఓ శశిధర్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశలో వరి పంటకు ముఖ్యంగా మొగి పురుగు,ఉల్లి కోడు (గొట్టపు రోగం)ఆకు ముడత వంటి పురుగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు.వీటి నివారణకు రైతులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. ఒక ఎకరా పొలానికి సరిపడా 10 కేజీల కార్బో ఫ్యూరాన్ 3జి (కార్బో ఫినాన్) గుళికలను తీసుకొని, వాటిని తగినంత ఇసుకలో బాగా కలపాలని సూచించారు. ఇలా ఇసుకతో కలిపిన గుళికలను పొలంలో సమానంగా చల్లుకున్నట్లయితే మొగి పురుగు,ఉల్లి కోడు,ఆకు ముడత వంటి ప్రమాదకరమైన పురుగులను సమర్థవంతంగా నివారించవచ్చని ఆయన స్పష్టం చేశారు.రైతులు ఈ సస్యరక్షణ చర్యలను పాటించి పంటను కాపాడుకోవాలని ఏఈఓ శశిధర్ పేర్కొన్నారు.

# గోదావరిఖనిలో ఘనంగా గోరింటాకు వేడుకలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గోదావరిఖని గంగానగర్, పవర్‌హౌస్‌కాలనీలో సరిత, శారద, సుశీల ఆధ్వర్యంలో మహిళలు గోరింటాకు వేడుకలను సోమవారం సంప్రదాయ పద్ధతులతో ఘనంగా నిర్వహించారు. ఆట పాటలు, స్నేహితుల ముచ్చట్లతో గోరింటాకు ధరించారు. కాలనీలంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మాజీ కార్పొరేటర్ కౌశిక లత హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని కూడ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లిక, శారద, ఎన్‌టిపిసి ప్రతినిధులు, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# సమరసత సమాజ నిర్మాణమే బిజెపి లక్ష్యం

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** సమరసత సమాజ నిర్మాణమే బిజెపి లక్ష్యం అని ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం అశోక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు సూచనల మేరకు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ నాయక త్వంలో వారణాసి నుంచి సంత్ గురు రవిదాస్ మహారాజ్‌కు సంబంధించిన పవిత్ర మట్టిని తీసుకువచ్చి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా కలశాన్ని స్వీకరించి తెలంగాణకు తీసుకొచ్చినట్లు తెలిపారు.సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న సామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల ద్వారా సమానత్వం, సామాజిక ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని భాజపా ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ పేర్కొన్నారు.ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబులు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఈ అభియాన్‌లో భాగంగా సంత్ రవిదాస్ చిత్రపటాలకు నివాళులర్పించడం, దీప ప్రజ్వలన, సమరసత ప్రతిజ్ఞ, యువత, మహిళలు, ఎస్సీ సమాజంతో పాటు అన్ని వర్గాల ప్రజలతో అవగాహన, సేవా



కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమరస సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,బిజేపి ఎస్సీ మోర్చా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, నలువాల తిరుపతి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దురిశెట్టి మమత,తదితరులు ఉన్నారు.

# సిసి కెమెరాలు ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం / గంగాధర :** శాంతిభద్రతలను పటిష్టం చేసేందుకు గాను గంగాధర మండలం చెర్లపల్లి ఆర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రెండవ వార్డు సభ్యులు గుడిసె తిరుపతి తన స్వంత నిధులతో రెండు సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో సోమవారం స్థానిక సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో జరిగే దొంగతనాలు, గొడవలు, ఇతర అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని రాబోయే రోజుల్లో గ్రామంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలు, పిల్లల భద్రతకు ఈ కెమెరాలు ఎంతో దోహదపడుతాయని పేర్కొన్నారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డు సభ్యుడు తిరుపతిని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరేళ్ల అయిలయ్య,వార్డుసభ్యులు వేల్పుల రాములు, మాంకాళి అనిల్ పాల్గొన్నారు.

# గంగమ్మ కాలనీ వాసుల సమస్యలు అధికారులకు పట్టవా?

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మొగిలిపేట గ్రామంలోని గంగమ్మ కాలనీలో డ్రైనేజీ నీరు రోడ్డుపై చేరి దుర్వాసనతో కంపు కొడుతుందని గంగమ్మ కాలనీ వాసుల సమస్యలు సంబంధిత అధికారులకు పట్టవా అంటూ బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. సోమవారం గ్రామానికి వెళ్ళిన బిజెపి మండల నాయకులకు కాలనీవాసులు సమస్యను విన్నవించగా రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ నీరును పరిశీలించారు.అధికారులు స్పందించి కాలనీవాసుల సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని కోరారు. వీరి వెంట బిజెపి నాయకులు శాంతమ్మ కాంతయ్య చారి, సాయిరాం,రమణ భూమా గౌడ్,గంగమ్మ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి, ఇంటర్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



**ప్రజాపక్షం / జమ్మికుంట :** పట్టణ పరిధిలోని స్థానిక వినాయక గార్డెన్స్‌లో విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వోపా హుజురాబాద్ నియోజకవర్గం సభ అధ్యక్షురాలు కట్ట నాగభూషణాచారిఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ ఎస్సెస్సీ, ఇంటర్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వోపా కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి, కో కన్వీనర్ కట్ట విష్ణువర్ధన్, తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేశ్, 8వ వార్డు కౌన్సిలర్ సురేశ్, ఉపాధ్యక్షులు వాక్యాత మామిడోజు సదానందచారిలు మాట్లాడుతూ వోపా బ్రాహ్మణ విద్యార్థులను గుర్తించి ప్రతిభా పురస్కారాలు అందజేయడం శుభ సూచకమని ఇలా చిన్న కుటుంబాల నుంచి ఆణిముత్యాలను వెలికి తీసి ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించి వారు వచ్చే తరానికి దిక్సూచిగా నిలిచేందుకు ప్రోత్సహించి ముందుకు సాగేలా చేయడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువులు గుర్తించి ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డా.విజయగిరి తులసిదాస్, ఉపాధ్యక్షులు తాటికొండ భద్రాచారి, కోశాధికారి రంగు ప్రశాంత్, జూపాక శ్రీనివాస్, ఉమ్మడి సురాచారి, కటుకోజ్వల సదానందం, శ్రీరామోజు మహేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** పెద్దపల్లి సర్కిల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ కాంట్రాక్టర్ ఏ కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ వారు సమావేశాన్ని నిర్వహించి ఎన్నికలను నిర్వహించుకున్నారు.అనంతరం ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఉపాధ్యక్షునిగా చెప్యాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం సుధాకర్, కోశాధికారిగా ఎన్ రాజిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా వి శ్రీనివాస్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా జిరాధయ్య, పిల్లి రాజు,ఎస్ గురువయ్య, గుమ్మడి అంజయ్య,డి స్రవంతి, ఎం శంకర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి వారికి న్యాయం చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు గాను సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎన్నికైన సభ్యులను పూలదండలతో శాలువతో ఘనంగా సన్మానించారు.

# బస్‌స్టాండ్ ఔట్‌గేట్ డ్రైనేజీ సమస్యకు చెక్

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి బస్‌స్టాండ్ ఔట్‌గేట్ సమీపంలో డ్రైనేజీ మూసుకుపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వెంటనే స్పందించారు.సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన చైర్మన్ సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి,డ్రైనేజీని వెంటనే శుభ్రపరిచి మురుగు నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ నునుగొండ నరేష్,కాంగ్రెస్ నాయకుడు మైలారపు రాంబాబు, మున్సిపల్ డీఈ నాగేశ్వర్ రావు, డిపో మేనేజర్,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఫీజుల బకాయి.... బిజెపి లడాయి

**ప్రజాపక్షం/కోరుట్ల :** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ యువమోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఫీజుల బకాయి బిజెపి లడాయి కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణంలోని వివిధ కళాశాలల్లో బీజేవైఎం కోరుట్ల పట్టణ అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, కోరుట్ల మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో 15 వేల కోట్లు ఫీజు బకాయిలు స్కాలర్షిప్ లు విడుదల చేయకుండా 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈరోజు కోరుట్ల పట్టణంలోని కళాశాలలకు వెళ్లి విద్యార్థుల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని వినతి పత్రాలు తీసుకోవడం జరిగింది. విద్యార్థుల నుండి తీసుకోబడిన వినతి పత్రాలతో రేపు రెవెన్యూ డివిజనల్ అధికారికి ర్యాలీ గా వెళ్ళి ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ ,భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్ ,పట్టణ ప్రధాన, కార్యదర్శులు చెట్లపల్లి సాగర్,ఎర్ర రాజేందర్ మ్యకల గణేష్ ,ఉపాధ్యక్షులు కైరంకొండ రాజ గంగాధర్,కార్యదర్శులు చెట్పల్లి ఓం ప్రకాష్,చిట్యాల రాజేంద్రకుమార్, బాల్క ప్రేమ్ సాగర్, బీజేవైఎం పట్టణ నాయకులు దామ శ్రావణ్ ,తైదాల ప్రశాంత్ ,వాసం లోకేష్ ,కొండ నవీన్,కొక్కుల బలరాం ,ఆల్లె రాజేందర్ ,పందిళ్ళ లోకేష్, గుద్దేటి మనోజ్ ,బైరి రాహుల్ ,పాల్గొన్నారు.



# యోగాసనంలో జగిత్యాల చిన్నారి అరుదైన రికార్డు

**ప్రజాపక్షం/జగిత్యాల:** యోగాసనంలో ప్రతిభ కనబరిచి జగిత్యాలకు చెందిన ఎనిమిదేళ్ల చిన్నారి జవ్వాజి ఆరాధ్య ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది.రాజభుజంగాసనంను యోగా మ్యాట్ పై ఏకంగా 14 నిమిషాల 33 సెకన్ల పాటు నిరంతరాయంగా ప్రదర్శించి ఈ ఘనత సాధించింది.2018 జనవరి 30న జన్మించిన ఆరాధ్య చిన్న వయసులోనే కఠినమైన యోగాసనాన్ని సుదీర్ఘ సమయం ప్రదర్శించి తన ప్రతిభను చాటుకుంది. ఆరాధ్య సమర్పించిన ఆధారాలు, వీడియోలను 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్' ఎడిటోరియల్ బోర్డు పరిశీలించి, జనవరి 30న రికార్డును అధికారికంగా ఖరారు చేస్తూ 'ఐబీఆర్ అచీవర్' బిరుదును ప్రకటించింది.ఆరాధ్య సాధించిన అరుదైన ఘనతపై కుటుంబ సభ్యులు,స్థానికులు,పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.చిన్న వయసులోనే జాతీయ స్థాయి రికార్డుల్లో చోటు సంపాదించి జగిత్యాల జిల్లా కీర్తిని చాటిన ఆరాధ్యను పలువురు ప్రముఖులు అభినందించారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్ : కేసు నమోదు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్సై అనిల్ దాడులు నిర్వహించారు.కాగా ఆరుగురు పేకాట ఆడుతుండగా స్థావరంపై దాడి చేసి పట్టుకోగా వారి వద్ద 20,230 రూపాయల నగదును నాలుగు మొబైల్ ఫోన్లను ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కాగా ఆదివారం సాయంత్రం సమయంలో దాడులు చేపట్టగా ఆరుగురిలో నలుగురు వ్యక్తులు పట్టుబడగా ఇద్దరు వ్యక్తులు పరారయ్యారని,వారిపై కూడా కేసులను నమోదు చేసినట్లు సోమవారం తెలిపారు.

# గ్రామ అభివృద్ధే ధ్యేయం.. సమస్యల పరిష్కారమే లక్ష్యం

### గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్న సర్పంచ్ సిలువేరి జ్యోతి - లక్ష్మణ్

**ప్రజాపక్షం/ముత్తారం :**గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ,గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ సర్పంచ్ సిలువేరి జ్యోతిలక్ష్మణ్. గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్న సర్పంచ్ దంపతులు.. గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల గురించి ప్రత్యేకంగా వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సిలువేరి జ్యోతిలక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మచ్చుపేట గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

**తీరిన లో-వోల్టేజ్ సమస్య:** గ్రామంలో సుదీర్ఘ కాలంగా వేధిస్తున్న లోవోల్టేజ్ సమస్యను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేశారని తెలిపారు.వీటి ఏర్పాటుతో గ్రామంలో విద్యుత్ సమస్య పూర్తిగా తొలగిపోయిందన్నారు.



**పాఠశాలలకు పూర్వ వైభవం:** గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచి బడికి పూర్వ వైభవం తీసుకువచ్చామని పేర్కొన్నారు.మౌలిక వసతుల కల్పన..గ్రామ సౌందర్యీకరణలో భాగంగా సెంట్రల్ హైమాస్ట్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. అలాగే రైతులు కురాక్కకు వెళ్లే రహదారులకు బురదతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని మొరం పోయించడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో కూడా మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో మచ్చుపేట గ్రామాన్ని మరింత మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ జ్యోతిలక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

# మెట్‌పల్లి చెరువు గండి పూడ్చివేతకు యుద్ధప్రాతిపదికన చర్యలు



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి చెరువులో గండి ఏర్పడిన విషయాన్ని గుర్తించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.చెరువు గండి కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూడ్చివేత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జేసీబీల సహాయంతో గండి పూడ్చివేత పనులను ప్రారంభించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు. పనులను మున్సిపల్ చైర్మన్ స్వయంగా పర్యవేక్షించి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్, 10వ వార్డు కౌన్సిలర్ నునుగొండ నరేష్, 4వ వార్డు కౌన్సిలర్ పందిరి రమేష్, కాంగ్రెస్ నాయకుడు మైలారపు రాంబాబు, మున్సిపల్ డిఇ నాగేశ్వర్‌రావు,మున్సిపల్అధికారులు,సిబ్బందిపాల్గొనిపనులనుపర్యవేక్షించారు.

# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/జన్నారం :** రైతులు వ్యవసాయ పనులు సకాలంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు చేసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ జన్నారం మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సల్వా జనార్ధన్ లు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు సోమవారం జన్నారం మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. రైతులకు యూరియా ఎరువులను తగిన నిల్వలతో అందుబాటులో ఉంచాలని, సబ్సిడీ ఎరువులను సరైన సమయంలో పంపిణీ చేయాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. ట్రాక్టర్లు కలిగిన రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని వ్యవసాయ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఫజల్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, బోర్లకుంట ప్రభుదాస్, చెట్టుపల్లి సత్యం, సీటీమల భారత్, బాణావత్ రాములు నాయక్, శ్రీనివాస్ గౌడ్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌పై డీలర్లకు అవగాహన



**ప్రజాపక్షం/కౌటాల :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ సెంట్రల్ ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌ను ఈ నెల 6వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకట్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూర్ మండలాలకు చెందిన ఎరువుల డీలర్లకు ఆయన అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, తొలి విడతలో తెలంగాణలోని 10 జిల్లాల్లో ఈ యాప్‌ను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇకపై యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల విక్రయాలు, రైతులకు పంపిణీ ఈ యాప్ ద్వారానే జరుగుతాయని వివరించారు. పట్టా లేని భూములకు సంబంధించిన ఎన్‌డీఎస్ వివరాలను మండల వ్యవసాయ అధికారుల లాగిన్ ద్వారా నమోదు చేస్తున్నట్లు ఏవోలు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు జె. మనోహర్, మండల వ్యవసాయ అధికారులు బి. నాగరాజు, కె. కార్తీక్, వ్యవసాయ విస్తరణ అధికారులు, కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూర్ మండలాలకు చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పరిశీలన



**ప్రజాపక్షం/జైనూర్ :** గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్ తెలిపారు. మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య పనులను వేగవంతంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

# అధ్వానంగా మేషన్ కాలనీ రోడ్లు



**ప్రజాపక్షం / సిర్పూర్ (టి):** సిర్పూర్ (టి) మండలంలోని మేషన్ కాలనీలో రోడ్లు తీవ్ర అధ్వానంగా తయారై కాలనీ వాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. రహదారి పూర్తిగా దెబ్బతిని చిన్న గల్లీలా మారిపోవడంతో ఆటోలు, అంబులెన్సులు కాలనీలోకి రాలేని దుస్థితి నెలకొంది. వర్షం వస్తే చాలు మార్గమంతా బురదమయంగా మారి నడవడానికి కూడా వీలులేకుండా తయారవుతోంది.అత్యవసర వేళల్లో రోగులను ఆసుపత్రికి తరలించేందుకు నివాసులు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. కాలనీలో నాణ్యమైన సీసీ రోడ్డును నిర్మించాలని పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని నివాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అవసరమైన వెడల్పుతో రోడ్డు నిర్మించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఎర్రచెరువును అభివృద్ధి చేయాలి

బచ్చలి ప్రవీణ్ కుమార్



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి మండలం ఆదిల్‌పేట్ గ్రామంలోని ఎర్రచెరువు అభివృద్ధికి గతంలో సేకరించిన భూమిపై విచారణ జరపాలని సామాజిక కార్యకర్త బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. రైతుల ప్రధాన సాగునీటి ఆధారమైన ఈ చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసిందన్నారు. ఆ భూమి ఆక్రమణకు గురైందనే ప్రచారంపై రెవెన్యూ, నీటిపారుదల శాఖలు ఉమ్మడిగా విచారణ చేపట్టి భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎర్రచెరువును ఆధునీకరించి రైతుల పొలాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# లోకేశ్వరం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండల కేంద్రంలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి మండల నూతన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా హన్మంత్ రెడ్డి, కార్యవర్గ నూతన అధ్యక్షుడిగా నల్ల లక్ష్మి రెడ్డి, ఉపాధ్యక్షులుగా పులి రమేష్, ప్రధాన కార్యదర్శిగా షాహిద్, కోశాధికారిగా రవికుమార్, జనరల్ సెక్రటరీగా నరేష్ , గౌరవ అధ్యక్షులుగా హన్మంత్ రెడ్డి ఎన్నికయ్యారు. సభ్యులుగా భూమన్న, భోజారం, నవీన్, మురళిలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటింటికీ చెత్త బుట్టల పంపిణీ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలోని న్యూ పోచంపాడు గ్రామంలో ఇంటింటా చెత్త బుట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండ పద్మ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగిందని గ్రామ పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. తడి పొడి చెత్తను వేర్వేరు సేకరించి చెత్త బుట్టలాల్లో వేయాలని కోరారు. చెత్తను రోడ్లపై కాల్వల్లో లేదా బహిరంగ ప్రదేశాలలో పడి వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రజలు ప్రతీ ఒక్కరు కూడా సహకరించాలని కోరారు. స్వచ్ఛమైన గ్రామం ఆరోగ్యకరమైన జీవితం అనే లక్ష్యంతో ప్రతి కుటుంబం కూడా చెత్తబుట్టలను సక్రమంగా ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్, ఎంపిఒ శ్రీనివాస్ గౌడ్, ఎపిఒ తుల రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి. శ్రీహరి, వార్డ్ సభ్యులు శశి కుమార్, సంపంగి, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాగునీటి పరిష్కారానికి ప్రజావాణిలో వినతి



**ప్రజాపక్షం/కాసిపేట:** రేగులగూడ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన మండల ఇంచార్జి సోదరి సురేష్ కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్‌కు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా పది రోజులకు ఒకసారి మాత్రమే తాగునీరు సరఫరా అవుతోందని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి ప్రతిరోజూ మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు రత్నం రాజన్న, లక్ష్మణ్, వెంకటేష్, చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మా గ్రామ సమస్యలు తీర్చండి

## మాజీ ఎంపీని కలిసిన ఆదివాసులు



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని మందబోగుడా గ్రామపంచాయతీలో నెలకొన్నసమస్యలు తీర్చాలని, గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడీ భవనం, కమ్యూనిటీ హాల్, దండారి షెడ్డు నిర్మించాలని గ్రామ పెద్దలు మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రధాన సమస్యగా ఉన్న రోడ్డు సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామస్తులు తెలిపిన సమస్యలకు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, త్వరలోనే గ్రామాన్ని సందర్శించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సోయం బాపూరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, అందూర్ సర్పంచ్ పెందూర్ పృథ్వీరాజ్, నక్కలవాడా సర్పంచ్ అడప నవీన్ కుమార్,ఎస్టీ సెల్ బోథ్ మండల అధ్యక్షులు ఉమేష్ జాదవ్,చౌహన్ దేవిదాస్,లక్ష్మణ్, జలపతి,డిసిసిబి బ్యాంకు మాజీ చైర్మన్ అడ్డీ భోజా రెడ్డి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్‌సి సెల్ అధ్యక్షులకు సన్మానం



**ప్రజాపక్షం/బోథ్ :** అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్‌సి సెల్ సెక్రటరీ కమిటీ సభ్యులుగా నియమితులైన బోథ్ మండల కేంద్రానికి చెందిన మల్యాల అంజయ్య, అలాగే బోథ్ మండల కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అడిగా ఆశన్నని ఎఎంసి చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి నూతనంగా నియమితులైన నాయకులు అంకితభావంతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. కొత్త బాధ్యతల్లో వారు విజయవంతంగా రాణించాలని అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోథ్ కాంగ్రెస్ నాయకులు పన్నాల శమేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి లింబాజి, వార్డు సభ్యులు గిరీష్, మహమ్మద్ కౌసర్, శంషుద్దీన్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం/పెంబి :** పెంబి మండలంలోని రాము గుడా, శెట్పల్లి, అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో రాజశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే మొదటిసారిగా మురుపాలు ప్రతి ఒక్కరూ త్రాగించాలి.తల్లిపాలు బిడ్డకు మొట్టమొదటి రోగ నిరోధక శక్తిని అందిస్తాయి. బిడ్డ శారీరక మానసిక అభివృద్ధికి ఈ తల్లిపాలు అత్యంత ముఖ్యమైనవి బాలింతల ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ తల్లి బిడ్డల మధ్య అనుబంధాన్ని పెంచడంలోనూ తల్లిపాలు ఎంతగానోదోహద పడతాయని ఎంపీడీవో రాజశేఖర్, సూపర్వైజర్ శ్యామల సూచించారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎంపిఒ అనిల్ కుమార్, జంగుగూడ సర్పంచ్ సిడం శశికళ శంకర్, శెట్టిపల్లి సర్పంచ్ మధ్యవాడు విటల్, సెక్రెటరీలు హనుమంతు, రమేష్ ఏఎన్ఎం ఇంద్ర,అంగన్వాడి టీచర్లు బి రాణి,వి మాధవి, స్కూల్ టీచర్స్ నాగేశ్వరరావు, నవీన్, జ్యోతి, ప్రీస్కూల్ పిల్లల తల్లులు , గర్భిణీలు, బాలింతలు, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుటుంబాలకు చేయూత

**ప్రజాపక్షం/మందమర్రి :** ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆదరించు సేవా సమితి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాంపాటి మురళి తెలిపారు. మందమర్రి పట్టణం యాపల్ కు చెందిన మారాపెల్లి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన కుటుంబాన్ని సోమవారం ఆదరించు సేవా సమితి సభ్యులు పరామర్శించారు. దాతల సహకారంతో ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, స్కూల్ బ్యాగ్, రూ.1,000 నగదు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదరించు సేవా సమితి ప్రతినిధులు గొర్లపల్లి దుర్గయ్య, వరద రాబర్ట్, సీపాతి రమేష్, కందుల శ్రీకాంత్, చెరుకు సంపత్, రాధ, జోసెఫ్ పాల్గొన్నారు.

## ఎఇగా అఖిల్ అహ్మద్ బాధ్యతలు

**ప్రజాపక్షం/సిర్పూర్‌టి :** ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని సిర్పూర్ టి విద్యుత్ సెక్షన్ నూతన ఏఈ అఖిల్ అహ్మద్ తెలిపారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ, నూతన ఏఈ ఆధ్వర్యంలో విద్యుత్ సేవలు మరింత మెరుగుపడి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల సహకారంతో విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తానని పేర్కొన్నారు.

## వేలం విజయవంతం

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వాహనాల బహిరంగ వేలం విజయవంతంగా పూర్తయిందని జిల్లా అటవీ అధికారి బాలామణి తెలిపారు. జనవరి 30న జిల్లా అటవీ అధికారి కార్యాలయంలో ఈ వేలం ప్రక్రియను నిర్వహించారు. వేలంలో మొత్తం 32 వాహనాలను ఉంచగా 31 వాహనాలను విక్రయించినట్లు పేర్కొన్నారు. వీటి ద్వారా ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ అటవీ డివిజన్లకు కలిపి రూ. 4,46,260 రాబడి వచ్చిందని వివరించారు. వేలంలో పాల్గొనేందుకు ఒక్కోటి రూ. 590 చొప్పున 96 దరఖాస్తు ఫారాలను విక్రయించగా రూ. 56,640 ఆదాయం సమకూరిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకా రం పూర్తి పారదర్శకతతో వేలం పూర్తి చేసి ఆదాయాన్ని పెంచినట్లు వెల్లడించారు.

## సిపి ప్రజావాణికి 30 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** జిల్లాలో ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో 30 ఫిర్యాదులను జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి ఆర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్‌ల యొక్క ఎస్‌ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లా డి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీ సు శాఖ పనిచేస్తుందన్నారు.

# ఎరువుల పంపిణీలో పారదర్శకతకు యాప్ కీలకం

### జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** ఎరువుల పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా, సాంకేతికంగా మార్చడంలో ఫెర్టిలైజర్ ఫార్మర్ సర్వీస్ (ఎఫ్‌ఎఫ్‌ఎస్) యాప్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటి తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్ ద్వారా రైతులు ముందుగానే ఎరువులు బుక్ చేసుకోవడంతో పాటు తమకు అనుకూలమైన డీలర్ కేంద్రాన్ని ఎంపిక చేసుకోవడం సులభమవుతుందని వివరించారు. ఆధార్ ఆధారిత ధృవీకరణతో క్యూఆర్ కోడ్ లేదా టోకెన్ పొందిన రైతులు డీలర్ వద్ద సులభంగా ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ పాయింట్ ఆఫ్ సేల్ (పిఓఎస్) వ్యవస్థతో పాటు సమగ్ర ఎరువుల నిర్వహణ వ్యవస్థతో అనుసంధానమై పనిచేస్తుందన్నారు. యూరియా, డిఎపి, ఎంఓపి వంటి సబ్సిడీ ఎరువుల పంపిణీలో నల్లబజారు, అధిక ధరలు, లింక్ సేల్స్ వంటి అక్రమాలను అరికట్టడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. డీలర్లు యాప్ ద్వారా స్టాక్ నిర్వహణ, అమ్మకాల రికార్డులు సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు అందించేందుకు యాప్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు వ్యవసాయ అధికారి జె. మనోహర్, మండల వ్యవసాయ అధికారులు రామకృష్ణ, గిరీషన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, సిర్పూర్ టి, కాగజ్‌నగర్, పెంచుకల్‌పేట, దెహగాం ప్రాంతాలకు చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# టైగర్ జోన్ రద్దుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్

**ప్రజాపక్షం/జన్నారం :** ఖానాపూర్ నియోజకవర్గంలో కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆదివాసీ, గిరిజనులపై అటవీ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు నాటి నిజాం పాలనను తలపిస్తోందని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఆరోపించారు. సోమవారం బిజెపి నాయకులతో కలిసి ఉడుంపూర్, ఇందన్‌పల్లి ప్రాంతాల్లో ఇటీవల అటవీ శాఖ అధికారుల దాడులకు గురైన బాధిత ఆదివాసీ కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో అమాయక ఆదివాసీలు, గిరిజనులపై జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించి రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కవ్వాల్ టైగర్ జోన్ రద్దుకు తీర్మానం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేస్తే కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బిజెపి పార్లమెంట్ సభ్యుల సహకారంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. టైగర్ జోన్ రద్దు కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు, రాష్ట్ర ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అజ్మీర బద్రి నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొంతం శంకరయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బెడద గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి బుర్రగడ్డ జగన్, పొనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు బోడ తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కందుల రమేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రాజారావు, గూడ గంగాధర్, శంకర్ పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** గత తొమ్మిది సంవత్సరాలుగా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వేలాది మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నామని శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ప్రతి మంగళవారం కాగజ్‌నగర్‌లోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా, క్యాటరాక్ట్ (కంటి శుక్లాలు) సమస్యతో బాధపడుతున్న 11 మంది పేద రోగులను ఉచిత ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. సొసైటీ తరఫున డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తమ సొంత ఖర్చులతో సురక్షిత రవాణా సదుపాయం, భోజన వసతి కల్పిస్తూ బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చూపు పొందిన ప్రతి ఒక్కరూ ఇతరులకు సమాచారం అందించి వైద్య శిబిరాలకు వచ్చేలా ప్రో త్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ క్యా ంప్ ఇంచార్జ్ గోపి, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగుల పెన్‌డౌన్

**ప్రజాపక్షం/కేరమేరి :** పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ పథకం ఉద్యోగులు సోమవారం పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన చేపట్టారు. రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేరమేరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు ఈ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లయ్య, ఉద్యోగులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న తమకు తగిన పే స్కేల్, గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుతంగా నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నాగోరావ్, టెక్నికల్ అసిస్టెంట్లు అక్యనాయక్, రవీందర్, హీరలాల్, ధరంసింగ్, మహేందర్, కంప్యూటర్ ఆపరేటర్లు కర్ణు, శేఖర్, సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.

## బాలసభ ఘనంగా నిర్వహణ

**ప్రజాపక్షం/జన్నారం :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అక్కాపల్లిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ అధ్యక్షతన బాలసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి పురస్కారం అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్‌ను సర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం స ర్పంచ్ తరగతి గదులు, మధ్యాహ్న భోజన వంటగదిని ప రిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా, మౌలిక సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆరా తీసి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ జల్పతి, వార్డు సభ్యులు, పంచాయతీ కా ర్యదర్శి రేగొండ రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివా స్, ఉపాధ్యాయిని కరుణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** రాష్ట్ర ప్రభుత్వం గెస్ట్ ఫ్యాకల్టీ లెక్చరర్లకు ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించే విధానాన్ని అమలు చేయడం పట్ల కాగజ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గెస్ట్ లెక్చరర్లు సోమవారం కళాశాల ప్రాంగణంలో ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లెక్చరర్లు మాట్లాడుతూ, గతంలో తమకు ఆరు నెలలకొకసారి మాత్రమే జీతాలు అందేవని, దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనేవాళ్లమని తెలిపారు. తమ సమస్యను గుర్తించి ప్రతి నెలా 1వ తేదీన జీతాలు జమ అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. సకాలంలో వేతనాలు అందడం వల్ల ఆర్థిక భారం తగ్గడంతో పాటు ఉత్సాహంగా బోధనా సేవలు అందించే అవకాశం కలుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రజాహిత నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సారెస్పీ వరద కాలువకు జలకళ

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవకపోవడంతో నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వ్యవసాయ బోరు బావులు, భూగర్భ జలాలు అడుగంటాయి. ఆయా గ్రామాలలో రైతులు వేసిన పంటలు ఎండిపోవడంతో అన్నదాతలు ఆందోళనలో పడ్డారు. శనివారం ఎస్సారెస్పీ వరద కాలువలోకి ఎల్లంపల్లి నుంచి ఎస్సారెస్పీ వరద కాలువలోకి రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని విడుదల చేశారు. దీంతో మోర్తాడ్ మండలంలోని ఎస్సారెస్పీ వరద కాలువకు జలకళ వచ్చింది. కాలువ చుట్టు ఉన్న వ్యవసాయ భూములలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు వ్యవసాయ బోరుబావుల్లో నీరు పెరిగే అవకాశం ఉందని స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ బోరు బావులు అడుగండటంతో నిరాశతో ఉన్న రైతులు ప్రస్తుతం వ్యవసాయ భూములకు పుష్కలంగా నీరు అందడంతో ఆనందంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారు.

## ప్రజావాణికి 121 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రజావాణికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావుతో పాటు ట్రేనీ కలెక్టర్ సురేష్, డీఆర్‌ఓ గీత, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, జడ్పీ సీఈఓ సాయగౌడ్, డీఆర్‌డీఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. సహేతుక వివరణలతో కూడిన వివరాలను వెంటాదివెంట ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి...

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, దేశంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులపై అవగాహన పెంచుకున్నప్పుడే నిజమైన పౌరులుగా ఎదుగుతారని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రఘురాం అన్నారు. సోమవారం ఏఐఎస్‌ఎఫ్ ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గిరిరాజ్ కళాశాలలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు రాజకీయాల పట్ల అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమన్నారు. ఏఐఎస్‌ఎఫ్ చేపట్టిన చదువు పోరాడు అనే నినాదానికి అనుగుణంగా శాస్త్రీయ, లౌకిక, ప్రజాస్వామ్య విద్యా విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వాలు విద్యా విధానాలను రూపొందించాలన్నారు.ఈ విధానాన్ని రద్దుచేసే వరకు విద్యార్థులందరు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ప్రశ్నించే స్వభావం లేకపోతే ప్రజాస్వామ్య విలువలు దెబ్బతిని దేశం కొంతమంది శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కిషోర్, నీరజ్, భాను, రాహుల్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటలైజేషన్ తెలుసుకోవాలి: డిఇఒ

**ప్రజాపక్షం/తలమడుగు:** ఉపాధ్యాయులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటలైజేషన్ అంశాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి సూచించారు. తలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అభ్యాస సామర్థ్యాల అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదవడం, రాయడంలో 80 శాతం సామర్థ్యాలు సాధించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ శిబిరంలో ఆర్‌పీలు శంకర్, మచ్చేందర్, నరసయ్య, గంగాధర్, జగదీష్, సత్యనారాయణ ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభానికి సిద్ధం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నవీపేట్ మండలం హనుమాన్ ఫారం గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టి ఈ ఉప కేంద్రంలో సాంకేతిక తనిఖీలు విజయవంతం పూర్తయ్యాయి. చీఫ్ ఇంజనీర్ చౌహాన్ జై వంతు రావు, జిల్లా ఎస్ఈ పీవీ రాజేశ్వరరావులతో కలిసి ఉప కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి సాంకేతిక లోపాలు లేవని నిర్ధారించిన అనంతరం ఉప కేంద్రాన్ని టెక్నికల్ చార్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఈ చౌహాన్ జైవంతురావు మాట్లాడుతూ.. ఈ నూతన విద్యుత్ ఉప కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల హనుమాన్ ఫారం, పోతంగల్ గ్రామాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వ్యవసాయ, గృహ వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు డిఈ(అపరేషన్) ఎం.శ్రీనివాస్ రావు, డీఈ(కన్‌స్ట్రక్షన్)డి. వెంకటరమణ, ఈఈ (సివిల్) స్వామి, ఎడీఈ(కన్‌స్ట్రక్షన్) తోట రాజశేఖర్, ఏడీఈ(అపరేషన్) జి.ప్రశాంత్ రెడ్డి, ఎడీఈ కె.నటరాజ్, ఎఈలు ఎ.కాశీనాథ్(బోధన్), ఆనంద్(నవీపేట్, జి.శ్రీనివాస్, బాస్కర్ ప్రసాద్(ప్రోటెక్షన్), సీనియర్ లైన్‌స్పెక్టర్ నరేందర్ నాయక్, స్థానిక ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత దేశానికి వెన్నుముక

**ప్రజాపక్షం/బోధన్:** యువత దేశానికి వెన్నుముక అని కోనేరు శశాంక్ సేవా సంస్థ ట్రస్ట్ సభ్యులు అన్నారు. సోమవారం వర్ని మండలంలోని వడ్డేపల్లి, పాతవర్ని గ్రామంలో కోనేరు శశాంక్ సేవా సంస్థ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఇక్తేమ్ శంకర్ మాట్లాడుతూ.. యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్‌లలో గడుపుతూ క్రీడలకు దూరమవుతున్నార న్నారు. తద్వారా మా నసిక శారీరకంగా ఎన్నో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నార న్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. క్రీడలలో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని, క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ కా ర్యక్రమంలో ట్రస్ట్ బృంద సభ్యులు ఇల్తేమ్ శంకర్ రెడ్డి, వినోద్, ముదిరెడ్డి రాజేష్, పత్తి సతీష్, అలపాటి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఒసి బ్లాక్ సింగరేణికే కేటాయించాలి

### ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



**ప్రజాపక్షం / మందమర్రి :** మణుగూరు ఓసీ బ్లాక్‌ను జెన్‌కోకు కాకుండా సింగరేణికే కేటాయించాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. సోమవారం మందమర్రిలోని జనరల్ మేనేజర్ కార్యాలయ ఉద్యోగులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ వారంలో డైరెక్టర్‌తో జరిగే చర్చల్లో సానుకూల నిర్ణయం రాకపోతే ఆగస్టులో చేపడుతున్న సమ్మెకు ఉద్యోగులు ఐక్యంగా సహకరించాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు సంఘంలో చేరారు. కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు సి.వి. రమణ, పిట్ సెక్రటరీ సృజన గీతిక, పిట్ కమిటీ సభ్యులు బొమ్మ శ్రీనివాస్, లక్ష్మణ్, బింగి సత్యనారాయణ, తోకల జ్యోతి, జలధి సుమలత, లక్కాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలి

### చెరకు రైతుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య డిమాండ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** మూతపడిన సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వమే పునఃప్రారంభించి బెల్లం ఉత్పత్తి కేంద్రంగా మార్చి నడపాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట్, ఠాణాకాలాన్, కుర్నాపల్లి గ్రామాల్లో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో ప్రభుత్వం ఆరుతడి పంటలను ప్రోత్సహిస్తున్నందున, ఆరుతడి పంట అయిన చెరకు సాగుకు అనుకూలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు. ప్రస్తుతం 70గ్రామాల రైతులు చెరుకు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ప్రభుత్వం రూ. 100 కోట్లు విడుదల చేసి రైతులకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా ఆరు వేల మంది రైతులు, మరో ఆరువేల మంది కూలీలు, కార్మికులకు ఉపాధి లభిస్తుందని, వారి ప్రయోజనాలకై తీర్మానాలు చేసేందుకు ఈ నెల 9న ఫ్యాక్టరీ ఆవరణలో జరిగే రైతుల సమావేశాన్ని విజయవంతం చేయాలని పాపయ్య కోరారు. ఈ కార్యక్రమంలో కుర్నాపల్లి సర్పంచ్ పరిగె సాయిలు, ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ రాజారెడ్డి, కమలాకర్ రెడ్డి, వేల్పూర్ భూమయ్య, శ్రీనివాస్ రెడ్డి, కొట్టె గంగాధర్, సూర కిరణ్ కుమార్, టెక్మల లక్ష్మణ్, రాధా కిషన్ గౌడ్, పరిగె సుమన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి,ప్రజావాణి,సీఎం ప్రజావాణి, రెవెన్యూ సదస్సులు,సదాబైనామా తదితర భూ సమస్యలకు సంబంధించిన దీర్ఘకాలిక పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు.ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అన్ని దరఖాస్తులను పూర్తి చేయాలని, పరిష్కారం కాని వాటిని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తిరస్కరించే దరఖాస్తులకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని,ప్రజల వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. భూముల సర్వే, రీసర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక విక్రయాలు జరిగేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డీఆర్‌వో రాథోడ్ రమేష్,ఆర్డీఓ దేవీదాస్,ఏడీ ల్యాండ్ సర్వే రికార్డ్స్ నరసింహమూర్తి, తహసీల్దార్లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ వి.భుజంగరావు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారిగా అధికారులకు దిశానిర్ధేశం చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఈ వేడుకకు సంబంధించి వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింభించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశుసంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం పౌర సరఫరాల, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రశంసా పత్రాల బహుకరణ కోసం శాఖల వారిగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్ర తిపాదనలను నిర్ణీత గడువులోగా పంపించాలని ఆదేశించారు. సన్నాహక సమావేశంలో ట్రేనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జడ్పీ సీఈఓ సాయగౌడ్, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, డీఆర్‌డీఓ సాయన్న, కలెక్టరేట్ ఎఓ బాలరాజు, అధికారులు పాల్గొన్నారు

## జిజిహెచ్‌లో సమస్యలను పరిష్కరించండి: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** జిల్లా జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తొందరగా పరిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ సోమవారం హైదరాబాదులో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా విస్తృత స్తాయి సమావేశం నిర్వహించిన సందర్భంగా మంత్రికి జిజిహెచ్‌లో నెలకొన్న సమస్యలపై మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ జిల్లా జనరల్ ఆసుపత్రిలో నిత్యం రెండు వేలకు పైగా ఓపి నమోదవుతుందన్నారు. అటువంటి ఆసుపత్రిలో మల్టీ స్పెషాలిటి స్థాయి సౌకర్యాలు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆసుపత్రిలో సివిల్ వర్క్‌లకు సంబంధించిన పనులను తొందరగా పూర్తి చేయాలని, రెసిడెంట్ డాక్టర్లు, మౌలిక వసతులతో పాటు వైద్యానికి సంబంధించిన ఆక్సిజన్ వంటి సదుపాయాలు వెంటనే సమకూర్చాలని ఆ మెమోరాండంలో కోరారు.

## ఆలయ నియామకంలో పాత సంప్రదాయాన్నే కొనసాగించాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రం జానకంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పాలకమండలి నియామకంలో గత సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరుతూ జానకంపేట్ గ్రామస్తులతో కలిసి బిజెపి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం పాటిస్తున్న సంప్రదాయం ప్రకారం పాలక మండలిలో ఛైర్మన్ పదవితో పాటు నలుగురు డైరక్టర్లను జానకంపేట్ గ్రామానికి, ఇద్దరు డైరెక్టర్లను ఠాణాకలాన్ గ్రామానికి కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. ఈ విధానం వల్ల రెండు గ్రామాల ప్రజలకు సరైన ప్రాతినిథ్యం లభించడమే కాకుండా, ఆలయాభివృద్ధిలో స్థానికులు క్రియాశీలక భాగస్వామ్యం వహిస్తున్నారని తెలిపారు. అయితే ఈ సారి పాలక మండలి నియామకంలో ఒక డైరెక్టర్ పదవిని నిజామాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తికి కేటాయించడం వల్ల దశాబ్దాలుగా వస్తున్న సంప్రదాయినికి భంగం కలిగిందని, దీని వల్ల స్థానిక గ్రామాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియామకంపై పునఃపరిశీలన జరిపి స్థానిక గ్రామాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంజీవ్, స్వయం భూ శివాలయం చైర్మన్ ఉప్పు సురేష్, సృజన్, మదన్, హరీష్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో శ్రేయస్కారం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** బిడ్డ పుట్టిన గంటలోపు శిశువుకు ముర్రుపాలు పట్టిస్తే శ్రేయస్కారమని, ఆ పాలు బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని, అవి ఎన్నో రకాల వ్యాధులు రాకుండా వ్యాధినిరోధక శక్తిగానూ, టీకాగానూ ఉపయోగడపతాయని ఐసిడిఎస్ సిడిపిఓ నందిని పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం గర్భిణీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార లోపం వల్ల గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు కలిగే నష్టాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ.. గర్భిణులకు, బాలింతలకు సరైన సమతుల్య పోషక ఆహారం తీసుకోకపోవడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరిగిందని, ఐరన్, కాల్షియమ్ లోపాల వల్ల కలిగే అనర్థాలు, ఆకు కూరల ప్రాముఖ్యత, సమతుల్య పోషక ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో డా.వినీత్ రెడ్డి, తహసీల్దార్ దత్తాత్రి, ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ మన్మోహన్ శాస్త్రి, సూపర్ వైజర్ సావిత్రి, అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్ఎ పెద్ది విగ్రహం కోసం శంకుస్థాపన



**ప్రజాపక్షం / నల్లబెల్లి:** తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎంఎల్ఎ దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి ఈనెల 31న సికింద్రాబాద్ యశోద హస్పత్రిలో మృతి చెందటంతో ఆయన విగ్రహాన్ని పుట్టిన గ్రామంలో ఏర్పాటు చేయడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లబెల్లి గ్రామంలోని బస్టాండ్ సమీపం సోమవారం భూమి పూజ చేశారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు అర్పించి శ్రద్ధంజలి ఘటించారు . నల్లబెల్లి మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతి పాలక వర్గం పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం ఏర్పాటుకు సమీష్టిగా తీర్మాణం చేయడం అభినందనీయమన్నారు . పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి విగ్రహ ఏర్పాటు సహకరించడం ఎంతో సంతోషకరమని ,పెద్ది సుదర్శన్‌రెడ్డి మరణం తీరని లోటని చెప్పారు . మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఉద్యమ కాలం నుండి నర్సంపేట నియోజక వర్గాన్ని వదిలి పెట్టకుండా సేవాలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు నాగెల్లి జ్యోతిప్రకాష్ ,మాజీ సర్పంచు నానబోయిన రాజారాంయాదవ్ ,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్ ,మండల పార్టీ నాయకులు గందె శ్రీనివాస్‌గుప్త ,సట్ల శ్రీనివాస్‌గౌడ్ ,మాజీ ఎంపిటిసి జన్ను జయరావు ,వార్డు సభ్యులు పరికి రమకోర్నెల్ ,బూస రాజేశ్వరిలక్ష్మణామూర్తి ,నాగెల్లి అనిల్ , కనుకం నవీన్ ,గ్రామ పార్టీ నాయకులు దాసరి నాగేశ్వర్ రావు ,మేడిపెల్లి రాజ్‌గౌడ్ ,బూస సదయ్య ,పరికి రత్నం , పాండవుల రాంబాబు తదితరులు పాల్గోన్నారు .

## బంజరుపల్లిలో మెగా హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/నెక్కొండ:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా నెక్కొండ మండలం బంజరుపల్లి గ్రామంలో సోమవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిచారు. గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భూక్య రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగిన శిభిరంలో గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, వైద్య సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ లక్ష్యమని అన్నారు. వర్షాకాలంలో జ్వరాలు, డెంగీ, మలేరియా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చునని సూచించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆరోగ్య పరిరక్షణ చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్‌వైజర్, వైద్యాధికారి , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల సహకారంతో శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు, వార్డు సభ్యురాలు మహేశ్వరి, గ్రామ కార్యదర్శి బిర్రు రాధిక, బోడ భాస్కర్ నాయక్, తదితరులతో పాటు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహానికి అనుమతి ఇవ్వాలి



**ప్రజాపక్షం/నెక్కొండ:** మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు వినతిపత్రం సమర్పించారు. నెక్కొండ నియోజకవర్గ అభివృద్ధి పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన సేవలను గుర్తించి ప్రజల ఆకాంక్ష మేరకు పట్టణంలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు పరిపాలన అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, స్టేట్ మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు అబ్దుల్ నబీ, సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు, సిరిపోతుల సురేష్, వద్దే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణకు అండగా ఉంటాం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈర్ల కుమార్ నేతృత్వంలో నిర్వహించిన దళిత క్రైస్తవ శాంతియుత మహా దీక్షకు ఎంఎల్‌సి బస్వరాజు సారయ్యతో కలిసి ఆయన హాజరయ్యారు. దీక్ష చేస్తున్న వారికి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని విశ్వసించే, ఆచరించే, ప్రచారం చేసే స్వేచ్ఛ కల్పించిందన్నారు. ప్రజల మత స్వేచ్ఛకు భంగం కల్గకుండా రాజ్యాంగబద్ధమైన విధానాలను కొనసాగించాలని కోరారు. దేశంలో క్రైస్తవులు, పాస్టర్లపై జరుగుతున్న దాడులను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందని తెలిపారు. ఏ మతానికి చెందిన ప్రజలపైనా భయాందోళనలు సృష్టించడం, రాజ్యాంగ హక్కులను హరించే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అన్ని కులాలు, మతాలు వర్గాలకు సమాన న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో దళిత క్రైస్తవులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య సేవల పట్ల అంకితభావంతో పని చేయాలి

### వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి



**ప్రజాపక్షం / వరంగల్ :** ప్రజారోగ్య సేవల పట్ల అంకితభావంతో పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి. రాజా రెడ్డి ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు, జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల వైద్య అధికారులు, ఎం.ఎల్.హెచ్.పి. వైద్యులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వైద్య అధికారులు, ఎం.ఎల్.హెచ్.పి.లు ప్రజారోగ్య సేవల పట్ల అంకితభావంతో, ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. శాఖాపరమైన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, తన పరిధిలో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ ఐ. ప్రకాష్, డాక్టర్ రవీందర్, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఎం.ఎల్.హెచ్.పి.లు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టొద్దు

### గడువులోగా పరిష్కరించాలి...కమిషనర్ వెంకన్న



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దని, నిర్ధేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి వెంకన్న ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 98 వినతులు అందాయి. వాటిని సంబంధిత శాఖలకు పంపించిన కమిషనర్ త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమగ్ర దృక్పథంతో పనిచేయాలని చెప్పారు. బోనాలు, బతుకమ్మ వంటి పండగలను దృష్టిలో ఉంచుకొని ఇంజనీరింగ్ అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలు, పరిపాలనా, సాంకేతిక అనుమతులు, టెండర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. నగరంలోని అన్ని వ్యాపార సంస్థలు ట్రేడ్ లైసెన్స్‌తోనే కార్యకలాపాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శాఖల వారీగా టౌన్ ప్లానింగ్ 39, ఇంజనీరింగ్ 31, హెల్త్ అండ్ శానిటేషన్ 11, రెవెన్యూ 9, నీటి సరఫరా 8గా వచ్చాయి. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, డిఎఫ్‌ఓ శంకర్‌లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, సమ్మయ్య, కార్యదర్శి అనిల్‌బాబు, హెల్త్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జక్కి అశోక్ కుటుంబానికి రూ.2.01లక్షల సాయం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఇటీవల మృతి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కాశిబుగ్గ 20వ డివిజన్‌కు చెందిన జక్కి అశోక్ కుటుంబానికి ఆయన చిన్ననాటి స్నేహితులు, బిటెక్ క్లాస్‌మేట్స్ రూ.2.01 లక్షల ఆర్థికసాయం అందజేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అశోక్ దళితబంధు పథకం ద్వారా సిమెంట్ దుకాణం నిర్వహించేవారు. వ్యాపారంలో నష్టాలు, అప్పుల కారణంగా ఇటీవల ఆయన మృతి చెందిన విషయం తెలిసిందే. దీనితో కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించిన స్నేహితులు గత నెలల రూ.75వేల సాయం అందించగా సోమవారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా అమెరికాలో ఉన్న మిత్రులు, కిట్స్ కళాశాల బీకెట్ సహచరులు, స్నానిక స్నేహితుల సహకారంతో మరో రూ.2.01లక్షలు అందజేశారు. ఆశోక్ భార్య, కుమారుడికి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని ఈ సందర్భంగా స్నేహితులు తెలిఆపరు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్‌టిఏ సభ్యుడు గోరంటల మనోహర్, రామకృష్ణ, చల్లా వేణుగోపాల్, ఊరుగొండ రవి, శ్రీకాంత్, కిట్స్ కళాశాల బీటెక్ మిత్రులు, కాశిబుగ్గ చిన్ననాటి స్నేహితులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సహాయం అందించిన ప్రతి ఒక్కరికి అశోక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన బుద్ధ పూలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం మృతురాలి కుటుంబాన్ని వెంకటేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 50 కెజిల బియ్యం, 2 లీటర్ల ఆయిల్ క్యాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నకిరెడ్డి ప్రవీణ్, మంద రాజు, కొనుకటి మహేందర్, ఏసిరెడ్డి అనిల్, గూబ రామ్మూర్తి, కొనుకటి మునేందర్, గూబ ముఖేష్, గూబ రామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఒడిలో.. ఆత్మీయ స్నేహగానం!

### తాటికొండ ఖిలా గుట్టపై అంబరాన్నంటిన స్నేహితుల దినోత్సవ సంబురాలు

**ప్రజాపక్షం/ స్టేషన్ ఘన్‌పూర్ :** మండలం తాటికొండ గ్రామంలో తాటికొండ ఖిలా గుట్ట లో ఉరుకులు పరుగుల యాంత్రిక జీవన గతికి కాసింత విరామం.. నాలుగు గోడల మధ్య బందీయైన బిజీ లైఫ్‌స్టైల్‌కు వీడ్కోలు చెబుతూ.. చారిత్రక ప్రాభవానికి, ప్రకృతి రమణీయతకు నిలయమైన తాటికొండ ఖిలా గుట్ట ఆత్మీయ స్నేహగానంతో పులకరించింది. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ వైద్యులు డాక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో వివిధ వృత్తుల్లో స్థిరపడిన నిపుణులు,ప్రకృతి ప్రేమికులు కలిసి నిర్వహించిన ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమం మధురానుభూతులను పంచింది.

**చారిత్రక సౌరభం.. పచ్చని పల్లె అందాలు**

తాటికొండ గుట్ట కేవలం సాధారణ రాళ్ల సమూహం కాదు.. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన అద్భుత చారిత్రక ఖిలా కోటకు సజీవ సాక్ష్యం. ఈ కొండపై నాటి రాతి గోడలు, మట్టి కోట ఆనవాళ్లు సందర్శకులకు చరిత్రను గుర్తుచేస్తాయి. గుట్ట పైభాగాన నిలబడి చూస్తే..

**మరలా వికసించిన బాల్యం.. జ్ఞాపకాల సాగరం**

నిత్యం బాధ్యతలతో ఒత్తిడికి గురయ్యే వైద్యులు, వివిధ రంగాల ప్రముఖులు కొండ ఎక్కుతున్నంత సేపు తమ హోదాలను మర్చిపోయి బాల్యంలోకి జారిపోయారు. చెట్టుచేమల ప్రాముఖ్యతను తెలుసుకుంటూ, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ముందుకు సాగారు. గుట్టపై ఆహ్లాదకర వాతావరణంలో ఆటపాటలు, చిట్‌చాట్, నవ్వులతో గడిపారు. జీవిత అనుభవాలను, పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ స్నేహబంధపు తీపి గురుతులను మనసారా ఆస్వాదించారు.

**మానసిక ఉల్లాసానికే ఈ ట్రెక్కింగ్ డాక్టర్ నరేందర్**

నిత్య జీవితంలో ఎంత బిజీగా ఉన్నా, స్నేహితులతో కలిసి ప్రకృతి ఒడిలో గడపడం అద్భుతమైన మానసిక ఉల్లాసాన్నిస్తుంది. నాలుగు గోడల మధ్య గడిపే జీవితాల నుంచి బయటకు వచ్చి, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ

ఫ్రెండ్‌షిప్ డే రోజున ప్రకృతి మధ్య స్నేహితులంతా ఇలా కలుసుకోవడం జీవితంలో మర్చిపోలేని అనుభూతినిచ్చిందని పాల్గొన్న సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రసన్న, కుందన్, వంశీ, వేణు, రాజేందర్, రాజు, బెన్సన్,తిరుమల్, విష్ణు,సంతోష్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు